సమస్యలు పరిష్కరించాలని విఒఎల వినతి

ఎపిఎం సుభాషినికి వినతిపత్రం అందజేస్తున్న విఒఎలు

మొగల్తూరు: విఒఎల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్య నారాయణ కోరారు. సోమవారం సాయంత్రం మొగల్తూరులోని వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయం వద్ద ఎపిఎం సుభాషినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.25,000 ఇవ్వాలని, పెంచిన వేతనం యానిమేటర్ల పర్సనల్ బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఒఎలు రేపు విజయ, వాటాల వెంకటలక్ష్మి, దొంగ పార్వతి, ఎడ్లపల్లి పద్మ, వాటాల సీతామహాలక్ష్మి, డి.దుర్గాదేవి, కొల్లాటి రాజేశ్వరి పాల్గొన్నారు.

సమస్యలు వింటూ.. హామీలిస్తూ

అభివాదం చేస్తున్న నారా లోకేష్

204వ రోజు జిల్లాలో సాగిన యువగళం పాదయాత్ర

వరికి మద్దతు ధర కల్పిస్తాం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి - భీమవరం, ఉండి

సమస్యలు వింటూ.. హామీలిస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 204వ రోజు సోమవారం జిల్లాలో సాగింది. ఏలూరు జిల్లా నుంచి ఆదివారం రాత్రి జిల్లాలోకి ప్రవేశించిన పాదయాత్ర ఉండి నియోజకవర్గం కోలమూరు వద్ద బస చేసింది. సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు పాదయాత్ర ప్రారంభమైంది. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, మాజీ ఎంఎల్ఎ వెంకట శివరామరాజు లోకేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. వారి ఆధ్వర్యంలో పాదయాత్రకు టిడిపి శ్రేణులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలొచ్చారు. లోకేష్ ప్రజల సమస్యలు వింటూ వారికి భరోసానిచ్చేలా హామీలిస్తూ ముందుకు సాగారు. కోలమూరు గ్రామస్తులు లోకేష్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. కోలమూరులో 33 కెవి సబ్‌స్టేషన్ ఉన్నా అధికంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని చెప్పారు. పంట కాల్వలు పూడుకుపోతున్నాయని, దీంతో పంటలకు పూర్తిస్థాయిలో నీరు అందడం లేదని తెలిపారు. వరికి గిట్టుబాటు ధర లేదని, పండిన పంటలకు పరదాలు ఇవ్వకపోవడంతో ధాన్యం తడిసి మొలకలొస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన లోకేష్ మాట్లాడుతూ వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ఇంటింటికీ 24 గంటల పాటు తాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. వరికి గిట్టుబాటు ధర అందిస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్ర పాములపర్రు మీదుగా ఉండి మెయిన్ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ యాత్రకు ఘనస్వాగతం లభించింది. లోకేష్‌ను గజమాలతో సత్కరించారు. అక్కడి నుంచి ఎన్ఆర్‌పి అగ్రహారం వరకూ సాగిన పాదయాత్రలో లోకేష్‌కు అగ్రహారానికి చెందిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు. అక్కడి నుంచి ఉండి కోట్ల ఫంక్షన్ హాల్ వరకూ యాత్ర సాగింది. అక్కడ లోకేష్ ఆక్వా రైతులతో ముఖాముఖి పాల్గొన్నారు. అనంతరం యాత్ర నరసింహపురం వద్ద భీమవరం నియోజకవర్గంలోకి ప్రవేశించింది. టిడిపి జిల్లా అధ్యక్షురాలు సీతారామలక్ష్మి, ముఖ్యనేతలు కోళ్ల నాగేశ్వరరావు, మెంటే పార్థసారథి ఆధ్వర్యంలో పాదయాత్రకు ఘనం స్వాగతం పలికారు. సుమారు 13 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. నరసింహపురం శ్రీరామ ఆటోమొబైల్స్ వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో లోకేష్ బస చేశారు.

నేడు పాదయాత్ర సాగేది ఇలా

యువగళం పాదయాత్ర మంగళవారం భీమవరం నియోజకవర్గంలో సాగనుంది. సాయంత్రం 4 గంటలకు భీమవరం శ్రీరామ ఆటోమొబైల్స్ వద్ద నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. ఐదు గంటలకు భీమవరం ప్రకాశంచౌక్‌లో బహిరంగ సభ, 6.20 నిమిషాలకు పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద డాక్యుమెంట్ రైటర్లతో సమావేశం, 6.35 నిమిషాలకు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద భవన నిర్మాణ కార్మికులతో సమావేశం, 7.05కు సోమేశ్వరస్వామి దేవాలయం వద్ద బ్రాహ్మణులతో సమావేశం, 7.35లకు తాడేరు బ్రిడ్జి వద్ద స్థానికులతో మాటామంతీ, 7.50కు ఇందిరమ్మకాలనీలో స్థానికులతో సమావేశం, 8.20కు తాడేరు మెయిన్ రోడ్డులో టిడ్కో లబ్ధిదారులతో సమావేశం, 8.50కు తాడేరు సెంటర్‌లో స్థానికులతో మాటామంతీ, 9.35కు తాడేరు అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానికులతో సమావేశం. 10.30 నిమిషాలకు బేతపూడి వద్ద శిబిరంలో బస చేస్తారు.

పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం

ఆక్వా రైతులకు టిడిపి నేత లోకేష్ హామీ

ఆక్వా రైతుల ముఖాముఖిలో చేపలతో లోకేష్

ప్రజాశక్తి - భీమవరం

టిడిపి అధికారం చేపట్టిన వెంటనే ఆక్వారంగంపై దృష్టి పెట్టి రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే మెరుగైన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చి ఆక్వారైతులను ఆదుకుంటామని చెప్పారు. యువగళం పాదయాత్ర ఉండి నియోజకవర్గంలో సోమవారం సాగింది. దీనిలో భాగంగా ఉండి కోట్ల ఫంక్షన్ హాల్లో ఆక్వా రైతులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఆక్వా సాగులో ఎదుర్కొంటున్న సీడ్, ఫీడ్ ధరలు, ఉత్పత్తి, ఎగుమతి, విద్యుత్ ఛార్జీలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వంటి అనేక సమస్యలను ఆక్వా రైతులు నరేంద్ర, ప్రతాప్, వెంకట సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, కాగిత మావుళ్లు, ఫణి లోకేష్‌కు వివరించారు. 2016లో టన్ను ఫీడ్ రూ.60 వేలు, 60 కౌంట్ రొయ్యల ధర రూ.300 ఉంటే ప్రస్తుతం టన్ను ఫీడ్ రూ.90 వేలు, రొయ్యల ధర రూ.220 ఉందని తెలిపారు. కనీస మద్దతు ధర రాక ఆక్వా హాలిడే ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. కోల్డ్ స్టోరేజ్‌లు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ నియంత్రణ లేక సీడ్ క్వాలిటీ తగ్గి రైతులు నష్టపోతున్నామన్నారు. విద్యుత్ ధరలు విపరీతంగా పెంచి రైతులను దోచుకుంటున్నారని, ఖాళీ చెరువులకు కూడా వేలల్లో బిల్లులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆక్వా ల్యాబ్‌లు లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. చేపల చెరువులు తవ్వుకోవడానికి అనుమతులు ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందన్నారు. దీనిపై స్పందించిన లోకేష్ మాట్లాడుతూ జగన్ వైరస్ వల్ల ఆక్వారంగం సంక్షోభంలో పడిందన్నారు. జగన్ సీడ్, ఫీడ్ ధరలు విపరీతంగా పెంచారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీడ్ కంపెనీలతో మాట్లాడి పెట్టుబడి తగ్గించే చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వాజోన్, నాన్ ఆక్వా జోన్‌తో సంబంధం లేకుండా యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తానని తెలిపారు. ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో మాదిరిగానే ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తామన్నారు. ఆక్వా రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి నాణ్యమైన సీడ్ తీసుకొస్తామన్నారు. సీడ్, ప్రాసెసింగ్ యూనిట్లకు కావాల్సిన అన్ని రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు మాట్లాడుతూ ఆక్వా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు, పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్ఎ వేటుకూరు వెంకట శివరామరాజు. మాజీ ఎంఎల్‌సిలు అంగర రామ్మోహన్‌రావు, పాందువ్వ శ్రీను, కనుమూరి భరత్, కొత్తపల్లి నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జెసి రామ్ సుందర్‌రెడ్డి

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

జెసి రామ్ సుందర్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

స్పందనలో వచ్చిన దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 220 వినతులను జెసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీ ఓపెన్ అవ్వని విధంగా కచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి మన మీద నమ్మకంతో వారి సమస్యల పరిష్కారానికి వస్తారని, వారికి సంతృప్తిని కలిగించేలా అధికారులు త్వరితగతిన చక్కని పరిష్కారం చూపాలని జెసి తెలిపారు. డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె.మల్లికార్జునరావు, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, డిఎస్‌పి బి.శ్రీనాథ్‌లు అర్జీలు స్వీకరించారు. వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి. పోడూరు మం**జెసి రామ్ సుందర్ రెడ్డి**డలం గుమ్ములూరుకు చెందిన కండేల్లి రవి తాను బడ్డీ కొట్టు 45 ఏళ్లుగా నడుపుతున్నానని, కొంత మంది వ్యక్తులు కొట్టు తీసేయాలని ఒత్తిడి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరాడు. భీమవరం మండలం పెదగరువు గ్రామానికి చెందిన మేడిది ఏసురత్నం తన ఇంటి స్థలం ఆక్రమణకు గురైందని, సర్వే చేయించి తన స్థలం తనకు ఇప్పించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో అధికారులు, వయోవృద్ధులు ట్రిబ్యునల్ మెంబరు మేళం దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

భీమవరంలో బిల్లుల ప్రతులను దహనం చేస్తున్న సిపిఎం నేతలు

సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్, ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద ధర్నాలు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద సోమవారం ధర్నాలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు బిజెపి తీరును ఎండగట్టారు.

ప్రజాశక్తి - భీమవరంరూరల్

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేని, ధరలను అదుపు చేయలేని మోడీని రానున్న ఎన్నికల్లో గద్దెదించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం పిలుపునిచ్చారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నాడన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని, ధరలను అదుపు చేస్తామని, ప్రత్యేక హోదా ఇస్తామని అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పక్కనపెట్టి ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షం టిడిపికి మోడీ భజన చేయడం తప్ప ప్రశ్నించే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చైతన్య ప్రసాద్, డి.నాగు, డి.త్రిమూర్తులు, కె.కృష్ణ, ఒడిగి వెంకటేశ్వరరావు, చల్లబోయిన వెంకటేశ్వరరావు, రాజు, అప్పన్న, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉండి : పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా నాయకులు కలిదిండి రాజారామ్మోహన్‌రాయ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్.వీరాస్వామి నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కిల్లారి తవిటినాయుడు, రామకూరి వెంకటరత్నం, చీర్ల శేషు, నిమ్మితి కిషోర్, వీరవల్లి మాధవరావు, కొట్టాడ వెంకటేశ్వరరావు, కాల్వ యేసు, సుబ్రహ్మణ్యం, గోపి, కడలి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పాలకోడేరు : బిజెపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల జాడేలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్ విమర్శించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తొలుత కార్యాలయం ఎదుట ఖాళీ గ్యాస్ బండ, కట్టెల పొయ్యితో నిరసన తెలిపారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులను డిప్యూటీ తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. బ్యానర్లు, జెండాలు తొలగించాలని సిబ్బంది కేకలు వేసి నాయకులపైకి వచ్చారు. దీంతో కొంతసేపు వాగ్వివాదం జరిగింది. అనంతరం సిపిఎం నాయకులు కార్యాలయం ఎదుట గేటు వద్ద బైఠాయించి ధర్నా చేశారు. తహశీల్దార్ షేక్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేసిన ఘనత మోడిదే అన్నారు. కార్యక్రమంలో నేతలు కె.క్రాంతిబాబు, శేషపు అశ్రియ్య, పాలా వెంకటస్వామి, చీరాల లక్ష్మి, కలిదిండి గోపాలరాజు, ఖండవల్లి వెంకన్న, ఎస్.సుబ్బారావు, రవితేజ, కడలి పోతురాజు పాల్గొన్నారు.

ఆచంట : మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ డి.సుగుణ సంధ్యకు వినతిపత్రం అందజేశారు. పెదమల్లం పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు మామిడిశెట్టి రామాంజనేయులు, వద్దిపర్తి అంజిబాబు, ఎస్‌విఎన్.శర్మ, సిర్రా నరసింహమూర్తి, రంగారావు, టి.బుల్లబ్బాయి, నెక్కంటి కృష్ణమూర్తి, కేతా నాగాంజనేయులు, సిర్రా విగ్నేశ్వరుడు, బొర్రా ధర్మారావు, వద్దిపర్తి శ్రీనివాస్, సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పెంటపాడు : బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు, నేతలు చిర్ల పుల్లారెడ్డి, సిరపరపు రంగారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత దేశంలో నిత్యావసర వస్తువుల ధరలకు అడ్డూఅదుపూ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో బుల్లి రాజు, వడ్డీ సత్యనారాయణ, కర్రి వెంకట్రెడ్డి, కల్లెంపూడి శ్రీను, కర్రి కృష్ణారెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, కర్రి విజయమోహన్ రెడ్డి, జి.నాగసత్యనారాయణ, దుర్గారావు, శ్రీను, సీతయ్య, మహేష్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

పాలకొల్లు : ప్రజల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో చల్లా సోమేశ్వరరావు, అజయ్‌కుమార్, తిరుమాని శ్రీనివాసరావు, పెచ్చెట్టి సత్యనారాయణ, టి.గంగరాజు, గణేష్, మల్లుల లక్ష్మీనారాయణ, టి.సూర్యారావు పాల్గొన్నారు.

గణపవరం : కేంద్రంలో మోడీ ఆహార భద్రతా చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి, నేత గోవిందు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ పి.లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సోడాదాసి సంజీవరావు, కె.త్రినాథ్, గుత్తుల శ్రీనివాసు, పి.ఓంకార్, నక్కల లక్ష్మణరావు పాల్గొన్నారు.

కాళ్ల : కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరపకపోగా ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తోందని సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ విమర్శించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ ఎ.కృష్ణారావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు మండా సూరిబాబు, తిరుమాని శ్రీను, నాగిడి ఆంజనేయులు, గరికముక్కల ఆజమ్మ, వాడపల్లి వెంకటేశులు, లాజరు, రవి, యెహోషువ, యళ్ల లాజరు పాల్గొన్నారు.

తణుకు రూరల్ : నిరుద్యోగం, అధిక ధరలు వంటి సమస్యలను పట్టించుకోకపోతే అధికార పార్టీలకు ప్రజలు, యువత తగిన గుణపాఠం చెబుతారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ప్రతాప్ హెచ్చరించారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయ కులు అడ్డగర్ల అజయకుమారి, గార రంగారావు, కామన మునిస్వామి, బళ్ల చిన్న వీరభద్రం, త్రిమూర్తులు, గోవిందరాజు, పి.దక్షిణామూర్తి, శ్రీదేవి, నిర్మలాదేవి, శారద, సత్యవతి, బంగారమ్మ, సురేష్, శివ శంకరం, శ్రీనివాస్, ఎస్‌కె.మదీన, బక్షాలి, శ్రీహర్ష పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పెనుమంట్ర : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఎం సీనియర్ నాయకుడు ఆకుల హరేరామ్ డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ దండు అశోక్‌వర్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, మండల కమిటీ సభ్యులు బత్తుల విజయకుమార్, నాయకులు మంగం సత్యనారాయణ, ఇ.వెంకటరాజు, అప్పారావు, ఆంజనేయులు, ప్రభుదాసు, శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ వై.దుర్గాకిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి.నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో గొన్నాబత్తుల నాగేశ్వరరావు, బి.యశోద, మడకా రాజు, జవ్వాది శ్రీను, శిద్దిరెడ్డి శేషుబాబు, పోతు శ్రీను, కొమ్మిరెడ్డి ఉదయ్, గొర్రెల వంశీ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం రూరల్ : పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ దుర్గా కిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పాలుపూరి సత్యనారాయణ, గుత్తుల నరసయ్య, సిద్దాబత్తుల నాగేశ్వరరావు, కండెల్లి విజయ, శంఖవరపు మహాలక్ష్మి, గుడే పాపమ్మ, పురిటిగడ్డ జయమ్మ, పెట్ల కృపారావు పాల్గొన్నారు.

పెనుగొండ : మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ఎన్.గురుమూర్తి రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ పాదుషా, గ్రామ కమిటీ కార్యదర్శి గుర్రాల సత్యనారాయణ, మాదాసు నాగేశ్వరరావు, గుబ్బల వాణి, పూతినీడి పద్మ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో..

పోడూరు : పెంచిన విద్యుత్ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పిల్లి.ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో బొంతు శ్రీను, ముడే మోజేష్ పాల్గొన్నారు.

వీరవాసరం : ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ ఎం.సుందరరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేతా జ్యోతిబసు, లింగం సత్యనారాయణ, బొర్రా ఆలమహారాజు, గొట్టుముక్కల శ్యాంబాబు, యండమూరి సుబ్బారావు, అయినపూడి బాబూరావు, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, పాలా కోటేశ్వరరావు, టి.రాములు పాల్గొన్నారు.

పెంటపాడులో..

అత్తిలి : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఎం నాయకులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు ధర్మేంద్ర, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : ట్రూఅప్ ఛార్జీల పేరుతో ఎప్పుడో వాడిన కరెంటుకు ఇప్పుడు ఛార్జీలు వసూలు చేయడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు విమర్శించారు. సీతారాంపురం సౌత్ సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడారు. అనంతరం సచివాలయ కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాడ రాము, ఈగ కాంచయ్య, సట్టేటి సుబ్రహ్మణ్యం, చలంచలం బాలయ్య, గంధం శ్రీను, సంతోషమ్మ పాల్గొన్నారు.

ఆకివీడు : ప్రభుత్వం తక్షణం పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు తగ్గించకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.కళ్యాణి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి కె.తవిటినాయుడు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పెంకి అప్పారావు, బి.రాం బాబు, షేక్ వలీ, జి.లావణ్య, నెల్లి సూరిబాబు, అప్పలనాయుడు, గేదెల రాము, సిహెచ్ పాపారావు పాల్గొన్నారు.

యలమంచిలి : సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాతిరెడ్డి జార్జి, మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడారు. అనంతరం ఎంపిడిఒ సిహెచ్ త్రిశూలపాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవ సుధాకర్, మాసవరపు సుబ్బారావు, పల్లి జార్జిబాబు, అంబటి రంగనాయకులు, పడవల మాధవరావు, మామిడిశెట్టి కృష్ణ, బాతిరెడ్డి సుగుణ, శ్రీవర్ధిని పాల్గొన్నారు.

తణుకు రూరల్ : దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు వంటి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు, యువత తగిన గుణపాఠం నేర్పుతారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ప్రతాప్ హెచ్చరించారు. ఇరగవరం సచివాలయాల వద్ద, తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అడ్డగర్ల అజయకుమారి, గారి రంగారావు, ఇ.సత్యనారాయణ, టి.ముసలయ్య, పి.సత్యనారాయణ, గుబ్బల గోపి, ఎం.గోవిందరాజు పాల్గొన్నారు.

నరసాపురంలో..

ఆచంటలో..

తణుకులో..

ఆకివీడులో..

ఉండిలో..

రామారావు మృతి తీరని లోటు

రామారావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆచంట

సమాజాన్ని మార్చాలన్న దృఢ సంకల్పంతో పని చేసిన కమ్యూనిస్టు నాయకుడు దిరిశాల రామారావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. మండలంలోని పెదమల్లంలో సోమవారం దిరిశాల రామారావు సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ రామారావు పెదమల్లం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులుగా ప్రజా సామాజిక సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం సాగించేవారని కొనియాడారు. ఆయన ఏ సమస్య వచ్చినా ప్రజా ప్రతినిధులను, అధికారులను ఒప్పించి, మెప్పించి ఆ సమస్యను పరిష్కరించేవరకు నిద్రపోయేవారు కాదని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా పెదమల్లం గ్రామంలో వైద్య సౌకర్యం అంతంతమాత్రంగా ఉండే నేపథ్యంలో జిల్లా డిఎంహెచ్‌ఓతో పోరాడి ఆరోగ్య సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేసే వరకు అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, సిపిఎం నాయకులు వద్దిపర్తి అంజిబాబు, సిర్రా నరసింహ మూర్తి, బొర్రా ధర్మారావు, తలుపూరి బుల్లబ్బాయి, దిరిశాల వెంకటనారాయణ, చింతపల్లి వెంకటరావు, గంగరాజు, గంగరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

స్కూళ్లకు క్రీడాసామగ్రి అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు మున్సిపల్ పరిధిలోని 75 ప్రాథమిక పాఠశాలలకు, నాలుగు అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు, 14 హైస్కూల్‌లకు, జూనియర్ కాలేజీలకు ప్రభుత్వం క్రీడాసామగ్రి అందించింది. స్పోర్ట్స్ కిట్స్ ఇన్‌ఛార్జిగా ఉన్న వి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలతో పాటు అదనంగా ఆట సామగ్రిని విద్యార్థులు ఉపయోగించుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని కోరారు. ప్రధానోపాధ్యాయులందరూ సాయంకాలం విద్యార్థులతో ఆటలు ఆడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్, ఉన్నమట్ల చిన్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తగా 23 మందికి పింఛన్లు

ప్రజాశక్తి - ఆచంట

ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం నింపడమే జగనన్న లక్ష్యమని ఆచంట మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ అన్నారు. మండలంలోని కొడమంచిలి గ్రామంలో కొత్తగా మంజూరైన 23 పింఛన్లను పంచాయతీ వద్ద లబ్ధిదారులకు సోమవారం అందించారు.

మొగల్తూరు : మండలంలోని కాళీపట్నం పడమర గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను 11 మందికి సోమవారం అందించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ దొంగ నాగముని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవురు ఆదినారాయణ, జక్కంశెట్టి ఏడుకొండలు, పూతినేని నాగసత్యనారాయణ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర కళాశాలలో బిటెక్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కాకినాడ జెఎన్‌టియుకు చెందిన డైరెక్టర్ కెవిఎస్‌జి.మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల ఛైర్మన్ కెవి.సత్యనారాయణ, కోశాధికారి కె.వెంకటేశ్వరస్వామి, పాలకవర్గ సభ్యులు అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ పి.పండరినాథులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, బీటెక్ మొదటి సంవత్సరం హెచ్‌ఒడి డాక్టర్ వి.స్వామినాథన్, వివిధ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు, విభాగాధిపతులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాలకోడేరు : పెన్నాడలోని బైట్ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం ఫస్ట్ ఇయర్ బిటెక్ విద్యార్థులకు ఇండక్షన్, ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ డి.చంద్రాజీ మాట్లాడుతూ విద్యార్థులకు చదువే ఆయుధమన్నారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని డెవలప్ చేసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ఛైర్మన్ అడబాల శ్రీవెంకటేశ్వరరావు, కళాశాల వైస్ ఛైర్మన్ పివి.సాగర్, ట్రెజరర్ పి.వెంకటేశ్వరరావు, గవర్నింగ్ బాడీ మెంబర్స్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పర్తి సురేష్ మాట్లాడారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పిహెచ్‌ఒడిలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల్లో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని వద్దిపర్రులో నరసాపురం హెల్త్ సబ్ డివిజనల్ ఆఫీసర్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న వెల్‌నెస్ సెంటర్ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి తనిఖీలు చేశారు. వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు, ముఖ్యంగా డెంగీ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న వెల్‌నెస్ సెంటర్‌లో సంప్రదించి తగు వైద్య సహాయం పొందాలని, హెల్త్ సిబ్బంది కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.

డైమండ్స్ లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెంలోని డైమండ్స్ లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృత పరుస్తామని జోన్ చైర్ పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు తెలిపారు. క్లబ్ చైర్‌పర్సన్ కోనా హనుమాన్ పుట్టినరోజు సందర్భంగా అధ్యక్షులు కొప్పిశెట్టి రమణయ్య ఆధ్వర్యంలో సోమవారం పేదలకు బియ్యం, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కోనా హనుమాన్‌కు సెక్రటరీ మద్దుకూరి మెహర్‌ప్రసాద్, క్లబ్ ప్రతినిధులు జొన్నల సతీష్‌కుమార్, పుత్తినీడి శివరామకృష్ణ, యడ్లపల్లి తిలక్, కె.సాయిరాజు, యెలిశెట్టి సత్యదేవ్, యర్రా ఆంజనేయస్వామి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి గుడాల గోపీ పరామర్శ

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని వరిధనం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు పెచ్చెట్టి నరసింహస్వామి ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి సోమవారం నరసింహస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. నరసింహస్వామి మృతి బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

మెంటేపూడిలో బోడపాటి వర్ధంతి సభ

వీరవాసరం :మెంటేపూడి మాజీ సర్పంచి, సిపిఐ నాయకులు బోడపాటి వెంకటరెడ్డినాయుడు 12వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామంలో గ్రామస్తులు సోమవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒక సర్పంచిగా, కమ్యునిస్టుగా ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక పాఠశాలకు గోడ గడియారం, విజ్ఞానం పెంపొందించే షార్టులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కార్యదర్శి సిహెచ్.రంగారావు, బిజెపి జిల్లా కార్యదర్శి కురెళ్ల నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

ఖననం చేసిన మృతదేహానికి పోస్టుమార్టం

యలమంచిలి : మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన నల్లి సత్యనారాయణ ఆదివారం అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలిసిందే. సత్యనారాయణ మృతదేహాన్ని ఆదివారం మధ్యాహ్నామే చించినాడ బ్రిడ్జికి సమీపంలో ఖననం చేశారు. ఆయన మృతిపై యలమంచిలి ఎస్ఐ జెవిఎన్.ప్రసాద్ సోమవారం తన సిబ్బందితో చేపట్టిన దర్యాప్తులో భాగంగా ఖననం చేసిన సత్యనారాయణ మృతదేహాన్ని వెలికి తీయించారు. యలమంచిలి ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎం.మురళీ మోహన్, విఆర్‌ఒ హేమాంబరధరరావు సమక్షంలో పంచనామా నిర్వహించారు. అనంతరం పాలకొల్లు ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు కొనసాగుతుందని ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం

పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి

ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190

పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులకు పలువురి అభినందన

ప్రజాశక్తి - కాళ్ల

సీసలి స్పెషల్ ప్రాథమిక పాఠశాల ఎస్‌జిటి ఉపాధ్యాయుడు బొబ్బిలి రాజమౌళి కోటేశ్వరస్వామి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల ఐదో తేదీన విశాఖపట్నంలోని ఎయు కన్వెన్షన్ హాలులో నిర్వహించే గురుపూజోత్సవ అధికారిక కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అందించనున్నారు. కాళ్ల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఆరుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. మాలవానితిప్ప హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరాజు, కోపల్లె మెయిన్ స్కూల్ ఎస్‌జిటి ఉపాధ్యాయుడు ఎ.వెంకటేశ్వరరావు, జొండ్రంగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు, సత్యనారాయణపురం పాఠశాల ఉపాధ్యాయురాలు బి.అనురాధ, దొడ్డనపూడి మెయిన్ పాఠశాల ఉపాధ్యాయుడు టివిఎల్.కల్యాణి, ఏలూరుపాడు గరువు పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్.రాధాదేవి ఎంపికయ్యారు. అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను కాళ్ల ఎంపిపి శిరీష విశ్వనాథరాజు, కాళ్ల ఎంఇఒ-1 అక్కబత్తుల రవీంద్ర, ఎంఇఒ-2 గాదిరాజు కనకరాజు, సీసలి స్పెషల్ ప్రధానోపాధ్యాయుడు అడ్డాల వెంకట సుబ్బరాజు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శి కె.సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఎం.శంకరరావు, సహాయ అధ్యక్షులు పి.ప్రభుదాసు, మహిళా సహాధ్యక్షురాలు డి.కనకదుర్గ, కోశాధికారి వి.ఆర్.రవికుమార్‌రాజు, ఆడిట్ కమిటీ కెవి.అప్పలరాజు, కెఎస్.రవిచంద్రకుమార్, కార్యదర్శులు కె.అశోక్, ఎస్‌వి.అప్పలనాయుడు, ఎంసిహెచ్.సత్యబాబు, ఆర్.వెంకన్నబాబు, కె.రామ్మూర్తిరాజు, జి.కిషోర్‌కుమార్, ఎం.శివాజీ, బి.కిషోర్, బి.అనురాధ, పిఎస్ విష్ణు ప్రసాద్, సీసలి గ్రామ సర్పంచ్ బిక్కులర్తి ధనలక్ష్మి శ్రీనివాస్, వార్డు సభ్యులు గణేశ్న రాంబాబు అభినందించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు శ్రీనివాసరావు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు వేంపాడు హిందూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెల్లంకొండ నాగమురళీశ్రీనివాసరావు ఎంపికయ్యారని ఎంఇఒ-1 అక్కబత్తుల రవీంద్ర తెలిపారు. ఈ నెల ఐదో తేదీన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును శ్రీనివాసరావు అందుకుంటారని ఆయన తెలిపారు. అవార్డుకు ఎంపికవ్వడంపై గ్రామ సర్పంచి యిర్రింకి పద్మావతి, ఉప సర్పంచి వేగేశ్న సుమన్, మాజీ సర్పంచి వీరమల్లు బోసు, వేగేశ్న రామకృష్ణంరాజు, వంశీ రాజు హర్షం వ్యక్తం చేశారు.

పెనుమంట్ర : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు మండలంలోని ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. బ్రాహ్మణచెరువులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథం, ఓడూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజయకుమార్, సత్యవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.రామకృష్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరిని ఎంపిపి కర్రి వెంకటనారాయణరెడ్డి (వాసు రెడ్డి), ఎంఇఒ ఉంగరాల నాగేశ్వరరావు, తహశీల్దార్ దండు అశోక్‌వర్మ, ఎంపిడిఒ వి.పూర్ణబాబ్జి, జెడ్‌పిటిసి సభ్యులు కర్రి గౌరీ సుభాషిణి, మండల పరిధిలోని తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

గణపవరం : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా మండలంలోని సిహెచ్.అగ్రహారం గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు బొద్దు రమేష్ ఎంపికైనట్లు గణపవరం ఎంఇఒ పి.శేషు తెలిపారు. రమేష్ మండల స్థాయిలో 2011, 2017 సంవత్సరాల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన రమేష్‌ను ఉపాధ్యాయ సంఘ నేతలు, పాఠశాల సిబ్బంది, సిహెచ్.అగ్రహారం గ్రామ సర్పంచి చొక్కా అప్పారావు, ఎంపిడిఒ, జెడ్‌పిటిసి, ఎంపిపి దండు వెంకట రామరాజు, జెడ్‌పిటిసి సభ్యులు దేవవరపు సోమలక్ష్మి అభినందించారు.

జక్కరంలో కేంద్ర బృందం పర్యటన

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బృందం

ప్రజాశక్తి - కాళ్ల

జక్కరం గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు, దాతలు విశేషంగా కృషి చేస్తున్నారని గ్రామ సర్పంచి కూచంపూడి పద్మావతి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 కార్యక్రమంలో భాగంగా జక్కరం గ్రామాన్ని కేంద్ర బృందం సోమవారం పరిశీలించింది. గ్రామంలో పారిశుధ్యం, పరిశుభ్రత , ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం, పౌరులకు వారి సేవా డెలివరీని అందించడం, శుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడం, మరుగుదొడ్ల వాడకం, రోడ్ల, డ్రెయినేజీ శుభ్రత, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, చెత్త ప్రొసెసింగ్ సెంటర్ వర్మీ కంపోస్ట్ యూనిట్ డ్రై వెస్ట్ మేనేజ్‌మెంట్, షెడ్ దగ్గర ఉన్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రామ సుందరీకరణ, సచివాలయ ప్రొఫైల్‌ను, రిజిస్టర్లు, రిపోర్ట్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమం మొదటి నుంచి గ్రామ సర్పంచి పద్మావతి, ఉప సర్పంచి లక్ష్మీపతిరాజు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఎంపిటిసి సభ్యులు వేగేశ్న విజయ సహకారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.స్వాతి, డిపిఆర్‌సి నుంచి ఎస్.ఎడ్వర్డ్, పంచాయతీ కార్యదర్శి షేక్ జమాల్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి దినేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

జ్ఞానానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ విజయకుమారి

ప్రజాశక్తి - కాళ్ల

విజయకుమారి

విద్యార్థులను ప్రతిభవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జ్ఞానానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ దాట్ల విజయకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన పూర్తి సామర్థ్యాన్ని గుర్తించి లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తామని చెప్పారు. పాఠశాల విద్య సమాజంలో మార్పు తీసుకురా వడానికి ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలనే ఆశయంతో కీర్తిశేషులు దాట్ల చిన్నరామచంద్రరాజు 1989లో మండలంలోని ఏలూరు పాడులో జ్ఞానానంద పబ్లిక్ స్కూల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించారన్నారు. ప్రైమరీ విద్యతో ఆరంభించి అంచెంచులుగా హైస్కూల్ ప్రారంభించామని చెప్పారు. తన సారథ్యంలో పశ్చిమగోదావరి జిల్లాలోని సమీప గ్రామాలు, కృష్ణాజిల్లా నుంచి విద్యార్థులు స్కూల్‌కి వచ్చేలా ఆకర్షించి నెంబర్-1 ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా అభివృద్ధి చేశామన్నారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు అతి పెద్ద ఆట స్థలం, సమీప గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలకు చేర్చేందుకు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. విద్యతో పాటు క్రీడలు, సంగీతం, డ్యాన్స్, భగవద్గీత, కరాటేలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. పదో తరగతి విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని పాఠశాల అనంతరం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నమన్నారు. హైస్కూల్ ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం పదో తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. మండల స్థాయిలో మొదటి, రెండు స్థానాలు సాధిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలోని పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునేందుకు కష్టంగా ఉన్నందున 2007-08 సంవత్సరంలో దాట్ల చినరామచంద్రరాజు జూనియర్ కళాశాలను స్థాపించి పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్యను అందిస్తున్నామన్నారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విద్యార్థులకు ప్రయోగశాలలు ఏర్పాటు చేశామన్నారు. కళాశాలలో ప్రయోగ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. కళాశాలలో ప్రతి సంవత్సరం 80 శాతానికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నారన్నారు. ఎంపిసి, బైపిసి విద్యార్థులకు కళాశాలలో ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నామన్నారు. కోచింగ్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 15 మందిలో 12 మంది ఫ్రీ సీటు సాధించారని చెప్పారు. ఈ సంవత్సరం డిసిహెచ్‌ఆర్‌ఆర్ కళాశాల విద్యార్థినులు ఎస్‌ఆర్‌కెఆర్, విష్ణు ఇంజినీరింగ్ కాలేజీల్లో సీట్లు సాధించటం గర్వంగా ఉందన్నారు. తన స్వీయ పర్యవేక్షణలో అతి తక్కువ ఫీజులతో ఎల్‌కెజి నుంచి ఇంటర్ వరకు విలువలతో కూడిన విద్య అందిస్తున్నామని తెలిపారు.

ఉపాధి హామీ సిబ్బంది

సక్రమంగా విధులు నిర్వహించాలి : డ్వామా పీడీ

ప్రజాశక్తి - ఆచంట

ఉపాధి హామీ చట్టం సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని డ్వామా పీడీ రాజేశ్వరరావు అన్నారు. 2022-2023 సంవత్సరానికి మండలంలో చేపట్టిన ఉపాధి హామీ చట్టానికి సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఎంపిపి సూర్య కుమారి అధ్యక్షతన సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల విషయంలో చోటు చేసుకున్న అవకత వకలను డిఆర్‌పిలు ప్రజావేదికలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఎపిడి వీరాస్వామి, జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, ఎంపిడిఒ విఎస్‌విఎల్.జగన్నాధరావు పాల్గొన్నారు.

వీరేశ్వరపురంలో 'ఫ్యామిలీ డాక్టర్'

పజాశక్తి - గణపవరం

మండలంలోని వీరేశ్వరపురంలో జరుగుతున్న నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వేను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డి.మహేశ్వరరావు, నోడల్ అధికారి డాక్టర్ సుగుణరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. అనంతరం సరిపల్లిలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొని గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్య విషయంలో తగిన సలహాలు, సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు పి.సంతోష్‌నాయుడు, పి.కిరణ్మయి, సిహెచ్ఒ జాలాది విల్సన్‌బాబు పాల్గొన్నారు.

శేరేపాలెం ఉప సర్పంచిగా నాగరాజు

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని శేరేపాలెం గ్రామ ఉపసర్పంచిగా వైసిపి బలపర్చిన మూడో వార్డు సభ్యుడు చుండూరి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో యలమంచిలి ఇఒపిఆర్‌డి షేక్ అమిర్ షరీఫ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. పది మంది వార్డు సభ్యులకు ఒకరు హాజరు కాలేదు. వైసిపి బలపర్చిన మిగిలిన ఎనిమది మంది సభ్యులు నాగరాజును ఎన్నుకోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యార్థులు జ్ఞానం సంపాదించాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

శశి ఇంజినీరింగ్ కళాశాలలోని మొదటి సంవత్సర విద్యార్థులకు ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు వివిధ విభాగాల అధిపతులు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శశి విద్యా సంస్థల ఫౌండర్, ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞాన సంపద విశిష్టత గురించి వివరించారు. కళాశాల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సరైన దృక్పథంతో జ్ఞాన సముపార్జనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు.

తగ్గిన కూరగాయల ధరలు

తాడేపల్లిగూడెం :కొన్ని రోజులుగా హడలెత్తించిన కూరగాయల ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. రాష్ట్రంలోనే ప్రముఖ కూరగాయల మార్కెట్ అయిన తాడేపల్లిగూడెం బ్రహ్మానంద మార్కెట్‌లో గత వారంతో పోల్చితే సోమవారం కిలోకు రూ.పది చొప్పున తగ్గాయి. అన్ని ప్రాంతాల నుంచి తాడేపల్లిగూడెం మార్కెట్‌కి కూరగాయలు దిగుమతి కావడంతో మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వ్యాపారులు తెలిపారు.

యువగళం పాదయాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - మొగల్తూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ.షరీఫ్ కార్యకర్తలకు సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించి పాదయాత్ర కార్యాచరణను వివరించారు. ఈ నెల ఆరో తేదీన భీమవరం గ్రామీణ మండలం వెంపలో మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు యువగళం పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు **చుండ్రు సూర్యనారాయణ (లేటు) గారి భార్య చుండ్రు శాంత కుమారి,** హౌస్ నెం. 20-148, అయ్యప్ప స్వామి గుడి వీధి, వేల్పూరు గ్రామం, తణుకు మండలం, ప.గో.జిల్లా. నా క్లయింటుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయబడినది.

నా క్లయింటు చుండ్రు శాంతకుమారి ఈ క్రింది షెడ్యూలు క్రయ దస్తావేజు చుండ్రు (లేటు) కృష్ణ గారి కుమారులు 1) శేఖర్ కుమార్ 2) హరికుమార్ గార్ల ద్వారా ది.26-09-2001వ తేదీన తణుకు రిజస్టరు వారి వద్ద క్రయం పొందిన డాక్యుమెంటు నెం.4229/2001. నేను మా అల్లుడు గారు అయిన నున్న దుర్గ రవి వరప్రసాద్ గారితో కలిసి ది.25-07-2023వ తేదీన బండిపై జిరాక్సు నిమిత్తం వెళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఆ డాక్యుమెంటు ఎవరికైనా దొరికిననూ లేక ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈ ప్రకటన ఇచ్చిన 07 రోజులలోపు క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

షెడ్యూలు హద్దులు

ప.గో.జిల్లా, తణుకు మండలం, తణుకు సబు రిజిష్టారులో చేరిన వేల్పూరు గ్రామ పంచాయితీ, రి.స.నెం. 159/2రు లోని నెం.59రు ప్లాటు దాఖలా ఆసిస్మెంటు నెం.2995రు తలుపు నెం.20-148 గల ఆర్.సి.సి.దావాకు హద్దులు: **తూర్పు:** గోస్తనది మెయిన్ కాలువ గట్టు అ.25లు. **పడమర:** గుణ్ణం కాటం రాజు గారి స్థలం అ.27.1/2. **ఉత్తరం:** పంచాయితీ వీధి అ.49.1/2. **దక్షిణం:** నాగేశ్వరరావు గారి డాబా అ.47.1/2. ఈ హద్దుల మధ్య చ.గ.141.1/2 లు చ.మీ.118ర్లు స్థలమున్న ఆర్.సి.సి.డాబా.

పమ్మి వి.నాగవీరభద్రుడు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
సెల్: 77023 11197

డాక్యుమెంటు పోయినది

ప.గో.జిల్లా, పెంటపాడు మండలం, దర్శిపర్రు గ్రామానికి చెందిన నిడదవోలు వెంకటరావు, తండ్రి: వెంకట స్వామికి చెందిన డాక్యుమెంటు నెం. 252/1989, 1/2 ఎకరా పొలానికి సంబంధించిన డాక్యుమెంటు ఇంటి నుండి జిరాక్సు సెంటరుకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

సెల్: 94406 64586

KANAKADURGA FINAN CE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: ఏలూరురోడ్డు, లక్ష్మీథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్స్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకన్నప్లాజా, కప్పల వెంకన్న సెంటర్, వేల్పూరు రోడ్డు, తణుకు.
-1st ఫ్లోర్, కన్నపురం రోడ్డు, వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, జెడ్ల్యాబ్స్ ఎదురు, ఆర్ఆర్‌పేట, ఏలూరు.
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1039.10 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

ELURU AREA CELL NO- 8074656196

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు రాజమహేంద్రవరం

A.S.No.108/2019

Between:

1.Doddi Somaraju
2.Doddi Varalakshmi ...Plaintiffs
And
1.Gadde Venkateswara Rao and Others ...Defendants
D7.Goru Venu, S/o.Veerraju, Religion - Not Known, Aged 46 Years, D.No.1-4-19, Ashramam Road, Suryanaranapuram, Bhimavaram, W.G.District. ...7th Defendant

పై నెంబరు దావాలో 7వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది.8-9-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి బి.శ్రీనివాస్, అడ్వకేటు
తేది. 1.9.2023 రాజమండ్రి.

పత్రికా ప్రకటన

InThe Court Of The Senior Civil Judge Court :: Bhimavaram
I.A.No. 530/2023
in O.S.No. 16/2023

Plaintiff: Areti Aruna Kumari & another
AND
Defendants: Areti Bhavanarayanamma & anothers
Address of D-3:
Areti Vamsi Krishna, S/o. Areti Veera venkata Satya Sai, D.No. 12-3-13, Ayyagari Street, 16th Ward Gunupudi, Bhimavaram.

పై నెంబరు దావా వాది పైన తెలిపిన ప్రతివాదులపై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాతో పాటు Temparary Injuction నిమిత్తం ఐ.ఎ.నెం. 530/2023గా దాఖలు చేసియున్నారు. సదరు దావాలోను మీకు ఎన్ని పర్యాయములు ఐ.ఎ.లో నోటీసులు మరియు సమన్లు పంపించిననూ, ఉద్దేశపూర్వకంగా తీసుకొనియుండుట లేదు. మరియు సదరు దావా సమన్లు, ఐ.ఎ.లో నోటీసులు పోస్టల్ డిపార్టుమెంటు ద్వారా పంపించిననూ మీరు తీసుకొనియుండుటలేదు. అందువలన Substitute సర్వీసు ప్రకారం మీకు దావా సమన్లు మరియు నోటీసులు అమలు చేయుటకు కోర్టులో పిటీషను దాఖలు చేయగా కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా అమలు చేయమని ఆర్డరు వేసారు. కాబట్టి ది. 14-09-2023వ తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టులో హాజరయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట తెలియజేసుకొనవలెను. అట్లు హాజరుకానిచో మీకు పరోక్షంలో సదరు దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : 14-09-2023

పి.రాజారావు
భీమవరం, అడ్వకేట్, భీమవరం.
01-9-23. సెల్: 94401 30111

IN THE COURT OF THE XI TH ADDL. DISTRICT JUDGE AT GUDIVADA
MVOP NO. 11/2022

Between :
Shaik Subhanbi & 3 others.... Petitioners
and
Vadavalli Subba Rao and 2 others ... Respondents
Respondent No.1 : 1) Vadavalli Subba Rao, S/o Sreenu, Hindu, aged 28 years Driver, R/o Perikigudem Village, Mandavalli Mandal, Krishna Dist.

పై నెంబరు ఎంవిఓపిని పిటీషనర్సు క్లెయిమ్ నిమిత్తం రెస్పాండెంట్స్ 1 టు 3 పైన దాఖలా చేసియున్నారు. ఫస్ట్ రెస్పాండెంట్ యొక్క హాజరు నిమిత్తం ది. 14-9-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఉదయం 10-30 గం.లకు పై తేదీన పై కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ తెలుపుకొన వలయును. లేనియెడల సదరు ఎంవిఓపిని మీకు పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియేయటమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

సిహెచ్.వెంకటరమణ,
గుడివాడ అడ్వకేట్, గుడివాడ.
ది.4-9-2023 ఫోన్ : 99850 91910

బహిరంగ ప్రకటన

నా క్లయింట్స్ ఏలూరు జిల్లా, నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామ కాపురస్తులు (లేటు) సింహాద్రి వెంకయ్య గారి కుమారులు 1) సింహాద్రి పూర్ణచంద్రరావు 2) సింహాద్రి వెంకటేశ్వరరావు అనువారల సంజాయిషీ పొంది ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా,

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి నా క్లయింట్స్ యొక్క పూర్వార్జితం ఆస్తులు అయివున్నవి. నా క్లయింట్స్ యొక్క తల్లిదండ్రుల మరణానంతరం నా క్లయింట్స్ ఏ విధమైన కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రం తీసుకొనకుండానే లోగడనే మూజువాణీగా పార్టీషన్ చేసుకొని ఎవరివాటాలలో వారు నిరాటంకంగా స్వాధీన అనుభవములో వుంటూ ది.19-7-2023న మరియు ది.1-9-2014 నా క్లయింట్స్ ఇరువురూ దాఖలు దస్తావేజు 6539/2023 మరియు విక్రయ దస్తావేజు 6174/2014గా ఇతరులకు రిజిష్ట్రీ చేసియున్నారు. సదరు రిజిష్టర్ కాలంలో ఎటువంటి కుటుంబ సభ్యుల ధృవీకరణ సంబంధిత ఎంఆర్‌ఓ నుండి తీసుకోలేదని నా క్లయింట్స్ రిజిష్ట్రీ చేసిన దఖలు మరియు క్రయాలు చెల్లుబడు నిమిత్తం పైన పేర్కొన్న సింహాద్రి వెంకయ్యకు చట్టపరంగా వారసులు నా క్లయింట్ మాత్రమేనని మరి ఎవరూ లేరని ఇందుమూలంగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నారు. వేరే చట్టబద్ధ వారసులు వున్నచో ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి వారంలోపు తెలియజేయగలరు. లేనియెడల తదుపరి వచ్చు క్లయిమ్స్ నా క్లయింట్స్‌ను బైండు చేయజాలవు.

షెడ్యూలాస్తి

ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ ఇలాకా, సుంకొల్లు గ్రామ ఆర్.ఎస్.నెం. 170/13 నందు గల 0.11 1/2 చ.గ. 556.6కు హద్దులు :
తూర్పు : ఆర్ అండ్ బి రోడ్డు
దక్షిణం : కె.వెంకటేశ్వరరావు ఇల్లు
పడమర : పసల చిన్నప్ప ఇల్లు
ఉత్తరం : సింహాద్రి రవికుమార్ ఇల్లు
రెండవ ఐటమ్ : ఏలూరు జిల్లా నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామ ఆర్.యస్.నెం. 170/13 నందు గల చ.గ. 201కి హద్దులు :
తూర్పు : సింహాద్రి వెంకటేశ్వరరావు అండ్ ఇతరులు
దక్షిణం : సింహాద్రి పూర్ణచంద్రరావు స్థలం
పడమర : పసల చిన్నప్ప స్థలం
ఉత్తరం : ఆరేపల్లి వెంకటేశ్వరరావు స్థలం

ఇట్లు
రిమ్మనపూడి త్రినాథ్‌బాబు,
న్యాయవాది,
43, శ్రీ అపార్ట్‌మెంట్స్, ఐటిఐ కాలేజీ ఎదురు,
ఎల్ఐసి కాలనీ, విజయవాడ.
సెల్ : 988522 7650

PUBLIC NOTICE

Under the instructions of my client **CHUNDRU SANTHA KUMARI, W/o. Suryanarayana (Late),** H.No.20-148, Ayyappa Swami Temple Street, Velpuru (V), Tanuku (M), W.G.Dt.,

That my client had purchased the below schedule property (141.1/2) under a Regd. Sale Deed No.4229/2001 from 1) Chundru Sekhar Kumar 2) Chundru Hari Kumar had purchased the schedule mentioned property under a Regd. Sale Deed No. 4229/2001 which is the link document to my clients property that the Original Link Document No. 4229/2001 was lost as it was dropped some where on the road during his travel on bike form house to xerox xenter, velpur local area 25-07-2023. Some was not found after the returned to home. There are this public notice is issued to all that any body has costady of the said lost Original Link Document No. 4229/2001 (or) has claim right (or) objection over the below schedule property. They shall come forward with documentray proof within 07 days form the date of this notice to the undersigned etc it shall be deemed that there are not claims (or) objections over the blow schedule property and the transaction will be proceeded with the claims /objections will be received after the above said time, shall not be taken into consideration and will not bind over my chients right our the below mentioned schefule property.

SCHEDULE

Site measueing an extent 141.1/2 S.Y. together with R.C.C. House, D.No. 20-148, R.S.No. 159/2, Ayyappa Swamy Temple Street, Velpuru, Tanuku Mandal, W.G.Dist. ***East:*** Canal Road 25 Ft. (Gosthani Main Canal Bund 25 Ft) ***West:*** Site of Gunnam Katam Raju 27.1/2 Ft. ***North:*** Panchayath Veedhi 49.1/2 Ft. (Panchayat Street 49.1/2 Ft) ***South:*** Building of Nageswara Rao 47.1/2 Ft. (Daba Belongs to Nageswara Rao 47.1/2 Ft)

PAMMI V.NAGA VEERA BHADRUDU
Advocate, Tadepalligudem, W.G.Dt.
Cell: 77023 11197

NOTICE REGARDING LOST CERTIFICATE(S) OF AMARA RAJA BATTERIES LIMITED
#1-18/1, AMARINR, NANAKKAMGUDA, GACHIBOWLI, HYDERABAD-500032

We Satti Hemalatha and Satti balaji, Residing at H.No. 22B-12-27, Gadevari Street, Powerpet, Eluru, A.P - 534002. The registered holder(s) of the under mentioned shares held in the above said company, hereby give notice that the share certificate(s) in respect of the said shares have been lost and I have applied to the Company for issue of duplicate certificate(s).

Further, the said shares have been transfered to IEPF Authority, as the dividend amount remained unpaid.

Any person having any objection /claim in respect of the said shares should lodge such claims with the Company at its above referred address within 15 days from this date, else the Company will endorse to the IEPF Authority for releasing the said shares form their demat A/C to my /our demat account, without insisting for production of the original share certificates.

Folio No.	Certificate No.	Face Value	Distinctive Nos	Shares
00017823	39589	Rs.10	6624401-6624500	100
	39590		6624501-6624600	100
	684	Rs.2/-	14118906-14119405	500
	685		14119406-14119905	500
	2548		69580299-69580798	500

Eluru, 04-09-2023. **SATTI HEMALATHA, SATTI BALAJI**